క్లుప్తంగా

ఆర్థికసాయం

కూసుమంచి: మండలంలోని లింగారంతం డాకు చెందిన బాణోత్ వెంకన్న ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి అండగా పలువురు గ్రామస్తులు రూ.7,600 ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడిత్య వినోద్, బాణోత్ నవీన్, రవి, బాసూ, చిన్నా, వీరన్న, శ్రీను పాల్గొన్నారు.

నియామకం..



నియామక పత్రం అందజేస్తున్న మల్లిబాబుయాదవ్

నేలకొండపల్లి: గొర్రెల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడిగా బైరవునిపల్లి గ్రామానికి చెందిన మల్లేబోయిన ఉపేందర్‌ను నియమించారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం పెంపకందారుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరారు. నాయకులు శ్రీనివాసరావు ఉన్నారు.

రఘునాథపాలెం అధ్యక్షుడిగా నాగేశ్వరరావు..



రఘునాథపాలెం: గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని బూడిదంపాడుకు చెందిన మంద నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త అధ్యక్షుడిని అభినందిస్తూ నాయకులు సంఘం అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం కొత్తగా ఎన్నికైన మంద నాగేశ్వరరావు మాట్లాడుతూ, గొర్రెల పెంపకదారుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



సైదులును సన్మానిస్తున్న బాధ్యులు

ఖమ్మం సహకారనగర్: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయనున్నామని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు అన్నారు. ఆదివారం నగరంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గండు యాదగిరి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఓడీ సౌకర్యం కల్పిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఏ సమస్యనైనా ప్రభుత్వానికి నేరుగా ప్రాతినిధ్యం చేసి పరిష్కరించగల సత్తా ఉన్న ఏకైక సంఘం తమదేనన్నారు. ఓడీ సౌకర్యం కల్పించడంపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఓడీ సౌకర్యం రావడంపై సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులును ఘనంగా సన్మానించారు. ఎస్టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్సూర్, నాయకులు కరీముల్లా, పాశం శ్రీనివాసరావు, సుధాకర్ రెడ్డి, నరసింహారావు, అచ్యుత రావు, డీఆర్‌కే రాజు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కుబేర
వినోద	సితారే జమీన పర్
ఆదిత్య	8 వసంతాలు
శ్రీనివాస	కుబేర

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	28	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	36		20
కాకర	66	చుక్కకూర	3
బీర	36		20
దొండ	30	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	66	గోంగూర	4
గోరుచిక్కుడు	40		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	40		20
ఆలుగడ్డ	28	కొత్తిమీర	1
చామగడ్డ	40		40
క్యారెట్	50	పుదీన	1
క్యాప్సికం	70		20
బీట్‌రూట్	40	-ఖమ్మం వ్యవసాయం	

ప్రమాదాలకు వారధులుగా..

శిథిల వంతెనలతో పొంచి ఉన్న ముప్పు

- సాగర్ కాల్వలపై దెబ్బతిన్న బ్రిడ్జిలు
- మరమ్మతులు లేక ప్రజల ఇక్కట్లు



ప్రమాదకరంగా వీవీ పాలెం వద్ద సాగర్ ప్రధాన కాల్వపై వంతెన..

ఖమ్మంఅర్బన్: ఖమ్మం నగరానికి ఆనుకుని ఉన్న పలు గ్రామాల రాకపోకలకు వారధిగా సేవలందిస్తున్న పాత వంతెనలు ఇప్పుడు ప్రమాదకరంగా మారిపోయాయి. గోపాలపురం వద్ద సాగర్ ప్రధాన కాల్వపై ఉన్న ఎల్బీ నగర్ వంతెన, రఘునాథపాలెం మండలంలోని వి.వెంకటాయపాలెం వద్ద ఉన్న వంతెన శిథిల స్థితికి చేరుకున్నాయి. వీటిపై నిత్యం వాహనాలు, పాదచారులు ప్రయాణిస్తున్న నేపథ్యంలో ఎప్పుడైనా ప్రమాదం జరుగవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెనలు సాధారణ రోజుల్లోనే అధ్వానంగా ఉండగా, వర్షాకాలంలో పరిస్థితి మరింత భయానకంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. వర్షాల్లో కాల్వల ప్రవాహం పెరగడం, వంతెనల అడుగున గర్భతలపు పెరగడం, వర్షపు నీరు వంతెనలపై నిలిచి పోవడంతో నాణ్యత మరింత దిగజారుతోందని వాపోతున్నారు. గతంలో వంతెనలపై చిన్న వాహనాలు తిరగడమే సాధ్యమయ్యేది. ఇప్పుడు వాహన రద్దీ పెరిగింది, జనాభా పెరిగింది. కానీ వంతెనల పరిస్థితి మాత్రం మారలేదు..

వర్షాకాలంలో మరింత ప్రమాదం..

రానున్న వర్షాకాలం ఈ వంతెనలపై ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారుతుంది. లైట్లు వెలుగులు లేకపోవడం వంతెనపై గోతులు, పక్కల రక్షణ కంచెలు లేకపోవడంతో చిన్న తప్పిదం చాలు, ప్రాణాపాయం తలెత్తే అవకాశం ఉంది. గ్రామాల మధ్య అనుసంధానాన్ని నిలబెట్టే ఈ వంతెనలు మరమ్మతులు లేక ప్రమాదాల పునాది కావడం బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాతవంతెనలను తొలగించి, వాహనాల పెరుగుదల, జనాభా పెరుగుదల తీసుకుని నూతన వంతెనల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తాత్కాలికంగా మరమ్మతులు కాకుండా, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రాణనష్టం జరిగిన తరువాత స్పందించడానికన్నా ముందే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

అన్నిచోట్లా అంతే...



గుంతలు పడి ప్రమాదకరంగా మారిన గోపాలపురం వద్ద ఎల్‌బీనగర్ వంతెన

గోపాలపురం వంతెన ద్వారా ఎల్బీనగర్, లక్ష్మీనగర్, టేకులపల్లి, వైయస్సార్ నగర్ తదితర కాలనీల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అలాగే, వి.వెంకటాయపాలెం వంతెన మీదుగా వేపకుంట్ల, చెరువు కొమ్ముతండా, గణేశ్వరం, చింతగుర్తి, మల్లేపల్లి గ్రామాల ప్రజలు వాడుతున్నారు. దీంతో పాటు కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు కూడా ఇదే వంతెనపై నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులకూ ఇదే వంతెన ప్రధాన దారి. వంతెనలపై కొన్ని చోట్ల కాంక్రీటు ఊడి బార్ల ఊచకోతలా మారిపోయింది. రాత్రి సమయాల్లో వీటిపై ప్రయాణించడం సాహసమే అని స్థానికులు వాపోతున్నారు.

చర్యలు తీసుకోవాలి ..



సాగర్ కాల్వపై ఉన్న పురాతన వంతెనలు మరమ్మతులు చేపట్టాలి. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడే కంటే ముందుగానే కొత్త వంతెనలు, పెరిగిన రవాణాకు అనుగుణంగా విస్తరించాలి. అధికారులు స్పందించి ప్రయాణం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలి..

– పొట్టపల్లి రాజా, వేపకుంట్ల

కొత్త వంతెన నిర్మించాలి



నిత్యం కలెక్టరేట్ పనుల నిమిత్తం ప్రజలు రాకపోకలు సాగించే వీవీపాలెం వంతెన దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. వంతెన వద్దకు వచ్చేసరికి భయం అవుతుంటుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రమాదకరంగా ఉన్న వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణంపై దృష్టి సారించాలి..

– మెంటం రామారావు, మాజీ సర్పంచ్ చింతగుర్తి

పథకాలను ప్రచారం చేయండి

- మంత్రి శ్రీనివాసరెడ్డి



డీఎంఏ ర్యాంకర్లు, యాజమాన్యాన్ని అభినందిస్తున్న మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తీసుకెళ్లి ప్రచారం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసినందుకు మంత్రి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం అందించే సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా పథకాల గురించి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు గుండా బ్రహ్మం, కొండబాల రాంబాబు, కుక్కల హనుమంతరావు, వెంకటేశ్వర్లు, మల్లయ్య, వెంకటేష్, కైలాసపు వెంకటేష్, అత్మూరి గోవింద్ పాల్గొన్నారు.

డీఎంఏ ర్యాంకర్లకు అభినందనలు

ఖమ్మం సహకారనగర్: ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో డాక్టర్స్ మెడికల్ అకాడమీ (డీఎంఏ) విద్యార్థులు టాపర్స్‌గా నిలవగా వారిని ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డీఎంఏ విద్యార్థులు 626 మార్కులతో స్టేట్‌ఫస్ట్ ర్యాంక్ సాధించిన తూము వెన్నెలను, 4వ ర్యాంకర్ రిషిక వర్మను అభినందించారు. అనంతరం అకాడమి డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్‌లను సన్మానించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఖమ్మం అర్బన్: రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు అన్నారు. రైతుభరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమైన సందర్భంగా ఆదివారం ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ అల్లీపురంలో రైతులతో కలిసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వి.వెంకటాయపాలెం సహకార సంఘం చైర్మన్ రావూరి సైదబాబు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా మొత్తం రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేపట్టిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. నాయకులు నాగేశ్వరరావు, వెనిగళ్ల సత్యనారాయణ, పత్తిపాటి వీరయ్య, వడ్డేపూడి మల్లేశ్వరరావు, కర్రి ముత్తయ్య, పిల్లికళ్ల శ్రీను, గుండె ఆదినారాయణ, సామినేని రామారావు, రావూరి నాగరాజు, రవి ఉన్నారు.

ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాల విధానాలపై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం నగరంలోని చౌడపు వెంకటేశ్వర్లు ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ శిక్షణ తరగతులకు ఎస్‌కె.మీరా ప్రిన్సిపల్‌గా వ్యవహరించగా న్యాయకులు వై.విక్రమ్, బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, జబ్బార్, తిరుపతిరావు, వన్, టూ, త్రీ టౌన్, అర్బన్ కార్యదర్శులు షేక్ నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ ప్రయోజనాలకే ఆపరేషన్ కగార్

కూసుమంచి: కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కోసమే కేంద్రం ఆపరేషన్ కగార్‌ను నిర్వహించిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ విమర్శించారు. ఆదివారం మండలంలోని మల్లేపల్లిలో నిర్వహించిన పార్టీ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా అండదండలతో ఇరాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేసి శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. చీర్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, నాయకులు మల్లెల సన్మంతరావు, భారతి, తాళ్లూరి రవి, కార్తీక్, వీరబాబు, సాగర్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



ఖమ్మంఅర్బన్, రఘునాథపాలెం: ధంసలాపురంలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు



ఖమ్మంక్రైం: మాట్లాడుతున్న సీఐ బాలకృష్ణ

ఖమ్మంఅర్బన్,రఘునాథపాలెం: మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో యువత ముందంజలో ఉండాలని ఖమ్మం అర్బన్ (ఖానాపురంహవేలి) సీఐ భాను ప్రకాష్, రఘునాథపాలెం ఎస్సై నరేష్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ధంసలాపురం కాలనీలో, రఘునాథపాలెం పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రఘునాథపాలెంలోని ఆపిల్ సెంటర్ ప్రాంగణంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిదండ్రులిచ్చిన స్వేచ్ఛను బాధ్యతగా వాడుకోవాలని, నైతిక విలువలు అలవర్చుకుని భవిష్యత్ బాగు చేసుకోవాలన్నారు.

ఖమ్మంక్రైం: మాదక ద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని ఖమ్మం టూ టౌన్ సీఐ బాలకృష్ణ అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కవిత డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... సరదా కోసం మొదలైన అలవాటు, మత్తులోకి నెడుతోందన్నారు. అదేవిధంగా ఖమ్మం త్రీటౌన్‌లో సీఐ మోహన్‌బాబు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

లయన్స్‌క్లబ్ ఆఫ్ గ్రేట్ ఖమ్మం కమిటీ ఎంపిక



నూతన కమిటీని సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఖమ్మం గ్రేట్ 2025–26 సంవత్సరానికి గాను ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లయన్స్ క్లబ్ భవనంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా కన్మంతరెడ్డి ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ శీలం సరిన్‌రెడ్డి, కోశాధికారి సుంకు నాగిరెడ్డి, ప్రతినిధులుగా పెసర ప్రభాకర్ రెడ్డి, కొత్త సత్యనారాయణరెడ్డి, పెద్దపల్లి సుధాకర్, చల్లా ప్రతిభారెడ్డి, దామ స్వరూప, దగ్గుల మాధవ రెడ్డి, అనుమాండ్ల నర్సింహారెడ్డి, ఇనుకుళ్ల వెంకట్రామిరెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవరెడ్డి, నాగేష్ చలువాది, డాక్టర్ డీపీసీ రావు, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, పెనుగొండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ప్రేమ్ సింగ్

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 28న ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే పీవైఎల్ ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్, ఎస్‌వి.రాకేష్ కోరారు. ఆదివారం స్థానిక రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ తెలంగాణ ప్రజలకు యువకులకు విద్యార్థులకు మౌలిక సమస్యలు పరిష్కారం చూపడంలో విఫలం చెందారన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, నిరుద్యోగుల జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు జె.భరత్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఇస్లావత్ రమేష్, సిహెచ్ ధరణి, నగర అధ్యక్ష కార్యదర్శులు అశోక్, మక్కా రవీందర్, నాయకులు డి.చందు, శివలాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మకు పూజలు



బోనాలతో వెళ్తున్న భక్తులు

కూసుమంచి: వానలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని కోరుతూ కూసుమంచి గ్రామానికి చెందిన యాదవులు ఆదివారం గంగమ్మ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగాగా మహిళలు బోనాలతో తరలిరాగా గంగమ్మ ఆలయం వద్దకు మేళ తాళాలతో వెళ్లి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, గుమ్మా రోషయ్య, కోడి లింగయ్య, బారి మల్సూర్, దాసరి వెంకన్న, నూకల మల్లయ్య, బారి వీరభద్రం, రమేష్, సురేష్, సతీష్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఖమ్మం సహకారనగర్: ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

25 ఏళ్ల తర్వాత..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని రిక్కాబ్‌బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రజతోత్సవ వేడుకలను నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత ఒక వేదికపై కలుసుకుని అప్పటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, పూర్వ విద్యార్థులు సైదులు, రావూఫ్, సుధాకర్, ఉస్మాన్ అలీ, శోభా రాణి, బసవయ్య, నాగయ్య, మాధవి, రత్నకుమారి, రజిని, చర్ల శ్రీనివాసరావు, కృష్ణ మోహన్, శేఖర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

28 ఏళ్ల తర్వాత..



కామేపల్లిలో..

కామేపల్లి: మండల పరిధిలోని కొమ్మినేపల్లి హైస్కూల్ 1996–97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 28 ఏళ్ల తర్వాత తాము విద్యాబుద్ధులు నేర్చుకున్న చదువులమ్మ ఒడిలో అందరూ కలుసుకోవటంతో పాఠశాల ప్రాంగణమంతా ఆహ్లాదంతో నిండిపోయింది. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి గురువులు చావా రామయ్య, రాజారావు, బోడేంపూడి సీతాకుమారి, మద్దినేని మాధవి, షేక్ హుస్సేన్, జలగం ప్రసాద్‌లను సత్కరించారు.

చిరుజల్లులతో రైతుల్లో ఆశలు



విత్తనాలు నాటిన పత్తి చేను

తిరుమలాయపాలెం: రెండు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆదివారం సాయంత్రం వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో పాటు జల్లులు కురుస్తున్నాయి. ఇప్పటికే మండలంలోని ఆయా గ్రామాలలో రైతులు వర్షాలు కురుస్తాయనే ఆశతో రైతులు పొడి పాదులల్లోనే విత్తనాలు నాటారు. ఈ సారి అయినా పత్తి విత్తనాలు మొలకొత్తే విధంగా వర్షాలు కురుస్తాయనే ఆశతో రైతులు ఉన్నారు.

పరామర్శ

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కేతినేని వెంకటేశ్వర్లు కుటుంబాన్ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శెట్టి హరిప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జేసీ క్రిష్ణ, మాజీ వైస్ ఎంపీపీ గుత్తా రవి, పార్టీ మండలాధ్యక్షుడు ఆజ్మీరా వీరునాయక్, నున్నా శ్రీనివాస్, రామారావు, మాదంశెట్టి హరిప్రసాద్, నున్నా వెంకటేశ్వర్లు, తోట వెంకటేశ్వర్లు, చెరుకూరి బిక్షమయ్య, వెంకటేశ్వర్లు, నున్నా గౌరీ శంకర్, నున్నా రమేష్, చలమల రామకృష్ణ, కొర్లపాటి రవి, చుంచు విజయ్ కుమార్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరంలో పర్యటించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఆర్పీలకు పర్యవేక్షణ అధికారమివ్వాలి

ఖమ్మం సహకారనగర్: క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌కు పూర్తిస్థాయి పాఠశాల పర్యవేక్షణ అధికారాలు ఇవ్వాలని సీఆర్పీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్.మహబూబ్ పాషా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించడం విద్యాహక్కు చట్టం–2009 ను ఉల్లంఘించడమేనన్నారు. ఉపాధ్యాయులను పర్యవేక్షకులుగా నియమించే ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ రూపొందించనున్నట్లు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఖమ్మం త్రీటౌన్ ఏరియా 6వ మహాసభ ఆదివారం జెట్టి రంగారావు ప్రాంగణం (గోల్డ్ కాంప్లెక్స్ గాంధీచౌక్)లో భూక్యా రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగడం లేదన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు జీవనోపాధికి ఖమ్మం నగరానికి వలస వచ్చారని వలస వచ్చిన వారికి ఉపాధి కల్పనలో సైతం ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. పట్టణ పేదలకు సైతం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, మిడికంటి చిన్నవెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.